# రమణీయంగా దుర్గమ్మ రథోత్సవం


ఏడుపాయల్లో అమ్మవారికి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


ఏడుపాయల జాతరలో భక్తులకోసం ఏర్పాటు చేసిన ఆటవస్తువులు, దుకాణాలు


ఏడుపాయల వనదుర్గామాత అలయ గోపురం

- ఏడుపాయల జాతరలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి
- చిన్నశంకరంపేటలో బోనాలెత్తిన పద్మారెడ్డి

పాపన్నపేట, ఫిబ్రవరి 28: జగజ్జనని ఏడుపాయల వనదుర్గా మాత ఆలయం దుర్గమ్మ నామస్మరణతో మార్మోగింది. శుక్రవారం నిర్వహించిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో చంద్రశేఖర్, తహసీల్దార్, నాగ్సాన్‌పల్లికి చెందిన బొట్టుదారులు సాయిరెడ్డి ఇంటికి వెళ్లి, బొట్టు సమర్పించి రథోత్సవానికి వెళ్లారు. 18 కులాలకు చెందిన పనిబాటలు రథం ముందు పట్టుపరిచి దండాకాలు వేస్తూ పట్టు పోశారు. రథం గోలీ నుంచి ప్రారంభమై రాజగోపురం వరకు కొనసాగింది. భక్తులు రథాన్ని లాగి తరించారు. ఏడుపాయల వనదుర్గామాతను మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవంలో పాల్గొని పూజలు చేశారు.


చిన్నశంకరంపేట అమ్మవారికి బోనం ఎత్తుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

### చిన్నశంకరంపేటలో బోనాలు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28: చిన్నశంకరంపేటలో సోమేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించారు. పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు.


ఏడుపాయల జాతరలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

# విజ్ఞానం.. అద్భుతం.. అనంతం


రామాయంపేట: వివేకానంద విద్యాలయంలో ఎంఈవో శ్రీనివాస్, ఎఫ్ఆర్‌వో విద్యాసాగర్


పెద్దశంకరంపేటలో జాతీయ సైన్స్ దినోత్సవంగా సైన్స్‌ఫెయిర్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో వెంకటేశం


రామాయంపేట: సైన్స్ ఎగ్జిబిషన్‌లో బాలలను వివరాలడుగుతున్న జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి

- సైన్స్‌తోనే మానవ మనుగడ
- ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

విజ్ఞానం అనంతమైనది. ఎంత తెలుసుకున్నా ఈ విశాల ప్రపంచంలో తెలియని విషయాలు ఎన్నో ఉంటాయి. శాస్త్ర అభివృద్ధి అంతా మానవుని వైజ్ఞానిక మేధో సంపత్తి, మానవ జీవితంలో వచ్చిన ప్రతి మార్పు విజ్ఞాన ఫలితేమే. శాస్త్ర సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి మానవుడు కనుగోన్న అత్యాధునిక సౌకర్యాలన్ని మానవ మనుగడను ఎంతో సుఖవంతం చేశాయి అని విద్యాధికులు, ఉపాధ్యాయులు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో చంద్రశేఖర వెంకటరామన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, వారి సేవలు కొనియాడారు. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించినట్లు వారు తెలిపారు. సైన్స్ మేళాను ప్రదర్శించారు.


వెల్దుర్తి: బండపోసాన్‌పల్లిలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ప్రదర్శనలను అధికారులు, ఉపాధ్యాయులు తిలకించి, అభినందించారు. మూఢనమ్మకాలపై మ్యాజిక్ ప్రదర్శన చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు.


మెదక్ మున్సిపాలిటీ: మెదక్‌లో విద్యార్థినులు ప్రదర్శనలు


వెల్దుర్తి మండలం కుకునూర్ పాఠశాలలో సైన్స్ నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని పాఠశాల విద్యార్థినులు ప్రదర్శిస్తున్న ప్రదర్శనలు



నిజాంపేట: రాంపూర్ పాఠశాలలో ప్రయోగాలు చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు అర్జున్, కుమారస్వామి

# కృత్రిమ మేధాతో ఉజ్వల భవిష్యత్

- ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- కలెక్టర్ రాహుల్ రాజ్


నర్సాపూర్ ప్రాథమిక పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 28: ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 23వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నాయని, జిల్లా వ్యాప్తంగా 6,238 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. జిల్లాలో 30 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్ నోడల్ అధికారి మాధవి, అధికారులు పాల్గొన్నారు.

### నర్సాపూర్‌లో..

నర్సాపూర్, ఫిబ్రవరి 28: విద్యార్థుల్లో కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్–ఏఐ)తో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. శుక్రవారం నర్సాపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలోని ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అభ్యసన సామర్థ్యాల పెంపుకోసం పిల్లలు చదవడం, రాయడం కోసం కృత్రిమ మేధా కార్యక్రమాన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి కృత్రిమ మేధా సాఫ్ట్‌వేర్‌ను పొందుపరచి విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించుటకు నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. కృత్రిమ మేధాతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టం కూడా నిర్మించవచ్చన్నారు. జిల్లాలోని 6 ప్రాథమిక పాఠశాలలు ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో తారా సింగ్, సీఆర్పీ భైరవ్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

**- అదనపు కలెక్టర్ నగేశ్**

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28: విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేశ్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం చిన్నశంకరంపటలోని కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనాన్ని, కూరగాయలు, ఉపాధ్యాయుల హాజరు పట్టిక, రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదో తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ మన్నన్, ప్రిన్సిపాల్ గీత, ఉపాధ్యాయులు ఉన్నారు.


చిన్నశంకరంలోని పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నగేశ్

### మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

మెదక్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ): రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా ముస్లిం, మైనార్టీలకు 2వ తేదీ నుంచి మసీదుల వద్ద పారిశుధ్యం, నీటి వసతి, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేటట్లు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ నగేశ్‌కు శుక్రవారం మెదక్ మిల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మిల్లీ కౌన్సిల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఒమర్ ఖాన్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ రియాజుద్దీన్, మీడియా స్పోక్‌పర్సన్స్ జుబేర్ అహ్మద్, సాదత్ అలీ, నదీమ్ ఖాన్, మహ్మద్ యూసూఫ్ అలీ ఉన్నారు.

### జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 28: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని 1 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు.

### ఆవంచలో ఆరోగ్య శిబిరం

నర్సాపూర్, ఫిబ్రవరి 28: ఆవంచ గ్రామంలో ఏకల్ అభియాన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌ను ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ వారు నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.

### ఘనంగా స్వయం పాలన దినోత్సవం



నర్సాపూర్, ఫిబ్రవరి 28: ఆవంచలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులు శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌గా రేవంత్‌కుమార్, డీఈవోగా కృపాకర్, ఎంఈవోగా నిఖిల్, హెచ్ఎంగా అరవింద్ వ్యవహరించారు.

### నగరంలో పౌరహక్కుల దినం



నిజాంపేట, ఫిబ్రవరి 28: మండలంలోని నగరం గ్రామంలో పౌరహక్కుల దినాన్ని శుక్రవారం నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. గ్రామంలోని అన్ని కులాల వారు కలిసి మెలిసి ఉండాలని నిజాంపేట ఆర్ఐ ఇమాద్ గ్రామస్తులకు సూచించారు.

### చట్టాలపై అవగాహన అవసరం

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి28: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ శంకర్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని అంబేద్కర్ కాలనీలో సివిల్‌రైట్స్ డే కార్యక్రమంలో మాట్లాడారు. కాలనీలో వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై జాగ్రత్తలను తెలిపారు. ఆర్ఐ రమేశ్, తదితరులున్నారు.

### ఘనంగా టైలర్స్‌డే



చేగుంట, ఫిబ్రవరి 28: టైలర్స్ డేను పురస్కరించుకుని చేగుంటలో టైలర్స్ సంఘం నాయకులు శుక్రవారం గాంధీ విగ్రహానికి పూల మాలవేసి, కేక్‌ను కట్‌చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్, టైలర్స్ సంఘం నాయకులు దర్జి శ్రీను, ముత్యాలు, భోగరాజు, బోగుర్తి కృష్ణ, బక్క సాయిబాబా, వెంకటేశ్, వేణు, కుమార్, మల్లేశం, నర్సింహులు, నర్సింగరావు, వెంకటేశం, నరేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

### బోరు బావిలో పెంజార



చేగుంట, ఫిబ్రవరి 28: చేగుంట మండలం కర్నాల్‌పల్లిలోని ఓ గెస్ట్ హౌస్ సమీపంలో చెడిపోయిన బోరు మోటర్‌ను తీస్తుండగా పైపులను చుట్టుకుని పెంజార పాము బయటకు వచ్చింది. గమనించిన రైతులు జాగ్రత్తగా బయటకు తీసి దాన్ని చంపేశారు.

### నేడు సామాజిక తనిఖీ సభ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28: చిన్నశంకరంపేటలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో శనివారం (నేడు) ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దామోదర్ ప్రకటనలో తెలిపారు. సామాజిక తనిఖీ సభకు మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు సిబ్బంది హాజరు కావాలన్నారు.

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MEDAK**
**O.S.NO. 22 OF 2017**

**BETWEEN:**

1. Smt. Balamani, D/o. Late A.Manikya Reddy, W/o. Sangareddy, Age: 62 yrs., R/o. House Hold, R/o. Tandur Kichannapet Village, Nagireddypet Mandal, Kamareddy Dist. ...Pet / Plaintiffs

**AND**

1. Sri Akireddygari Ram Reddy, S/o. Late A.Manikya Reddy, Age: 67 yrs., R/o. Chandur Village, Chilpuchedu Mandal, Medak Dist. Presently at H.No. 3-4-39/1, Fathekhan Darga, Sangareddy, Sangareddy Dist.
2. Smt. Anasuya, D/o. Late A.Manikya Reddy, W/o. Sudhakar Reddy, Age: 57 yrs., R/o. Kohir Village & Mandal, Sangareddy Dist.
3. Smt. Swaroopa alias Rupa, W/o. Corru Bhaskar Reddy, Age: 50 yrs., Occu: House Wife, Now R/o. H.No. 68, YSR Nest Dream Value, Manikonda Hyderabad.
4. Sri Akireddygari Malla Reddy **(Died), Lr Res. No. 8.**
5. Smt. P.Rukkamma, W/o. Ram Reddy, Age: 65 yrs., R/o. Chendur Village, Chilpuchedu Mandal, Medak Dist.
6. Sri P.Devendar Reddy, S/o. Ram Reddy, Age: 45 yrs., R/o.Chendur Village, Chilpuchedu Mandal, Medak Dist.
7. Smt. Akireddygari Ansuya, S/o. A.Raji Reddy, Age: 65 yrs., R/o. H.No. 3-1-36/1/A, Opp: Dist. Library, Brahman Street, Medak Town & Mandal, Medak Dist.
8. Smt. Akireddygari Rangamma, W/o. Late Akireddygari Malla Reddy, Age: 80 yrs., R/o. Chandur Village, Chilpuchedu Mandal, Medak Dist.

...Respondents/Defendants

**NOTICE**

It is inform you that plaintiff file the case vide O.S.No. 22 of 2017; case is posted for appearance of Respondents **No. 8,** the case is pending before the Hon'ble Senior Civil Judge at Medak. And said case is posted for your appearance, on the day 05-03-2025 at 10-30 A.M. on otherwise decided on merits.

**VINOD KUMAR SRIVASTAV, Advocate**
H.No. 1-3-29/o, Vazeer Plaza Apart, Ramnagar, Medak, **Cell No. 9392012579.**
Date: 26-02-2025, Place: Medak.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే




రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, ప్రవచనాలు వినిపిస్తున్న స్వామిజీ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 28: పరిశుభ్రమైన మనస్సు కలిగిన వారి జీవితం సంతోషంగా ఉంటుందని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి తెలిపారు. శుక్రవారం చండూర్‌లోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివలింగాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. మాధవానంద స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామి మాట్లాడుతూ గ్రామంలో ఏటా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అనారోగ్యాలు కలుగకుండా ఉండడానికి శివుడి ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. రథోత్సవం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి, రథాన్ని లాగారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు మురళీధర్‌శర్మ, మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# పంటల బీమా అమలుచేయాలి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 28: ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని ఆర్డీవో కార్యాలయంలో డీఏవోకు తెలంగాణ రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు మైసయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో వరి సాగులో ఉన్నదని, గతంలో యాసంగి పంటకు దోమపోటు, అగ్గితెగులు, వడగండ్ల వానలతో కోలుకోలేని విధంగా రైతులకు పెద్దఎత్తున నష్టం జరిగిందని గుర్తుచేశారు. మామిడి పంట కోసే ముందు దెబ్బతినే ప్రమాదముందన్నారు. పంటల బీమా అమలులో ఉంటే రైతులు నష్టపరిహారం పొందే వీలుంటుందన్నారు. పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, జిల్లా ముఖ్య సలహాదారుడు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి రమేశ్‌యాదవ్ ఉన్నారు.

# శక్తిపీఠంలో మహామంత్రహవనం



శివ్వంపేట, ఫిబ్రవరి 28: శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా ఉపాసకుడు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మహాపూజ, మహా మంత్రహవనం జరిగాయి. మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నదానం చేశారు.

# 12వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్ష


నర్సాపూర్‌లో రిలే నిరాహారదీక్షలో జేఏసీ నాయకులు

నర్సాపూర్, ఫిబ్రవరి 28: గుమ్మడిదల మండలం ప్యారానగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా నర్సాపూర్‌లో చేపట్టిన రిలే నిరాహారదీక్ష శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్ యార్డు వద్దని ప్రజలు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా రిలే నిరాహారదీక్షను కొనసాగిస్తామన్నారు. డంపింగ్‌యార్డును రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనలో జేఏసీ నాయకులు విష్ణువర్ధన్, మహమ్మద్, దినేశ్‌గోప, రాజేందర్, నాగేందర్ గౌడ్, రాజు, శ్యామ్, భాస్కర్, కార్తిక్, అనిల్, ప్రశాంత్, కృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నీటి నాణ్యతపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న అధికారి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28: మండలంలోని గవ్వలపల్లిలో భూగర్భ జల శాఖ అధికారి సతీశ్ యాదవ్ నీటి నాణ్యత గ్రౌండ్ వాటర్‌పై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. పాఠశాల వద్దనున్న 7 బోర్ల నుంచి నీటిని తెప్పించి పరీక్షలు చేశారు. గ్రామాల్లో పైప్‌లైన్ లీకేజీ అయిన కలుషిత నీటిని తాగొద్దని సతీశ్‌యాదవ్ సూచించారు. కార్యక్రమంలో జువాలజిస్ట్ లావణ్య, శ్రీకాంత్, సుధాకర్, ఏకే యాదవరావు, నరేశ్ పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు


చిట్టాపూర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ రోడ్డెక్కి నిరసన తెలుపుతున్న మహిళలు

దుబ్బాక, ఫిబ్రవరి 28 : తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట–భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూం కాలనీ మహిళలు రోడ్డెక్కారు.కొద్దిరోజులుగా కాలనీలో తాగునీటి సరఫరా సరిగ్గా లేక నానా అవస్థలు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో పూర్థిసాయి కుటుంబాలకు మిషన్ భగీరథ నీరు రావడం లేదు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శికి పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని కాలనీ మహిళలు కోరారు.

# కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు మెమోలు జారీ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 28: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో ఆనంద్ శుక్రవారం మెమోలు జారీ చేశారు. అజ్జమర్రి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకరయ్య, బండపోతుగల్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్, చండూర్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్తయ్య, ఫైజాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, అంతారం గ్రామ కార్యదర్శి యాదగిరి, గంగారం కార్యదర్శి అశోక్, జగ్గంపేట కార్యదర్శి కీర్తి, రాందాస్‌గూడ కార్యదర్శి సంజీవ్‌కు గ్రామాల్లో ఉపాధి పనుల్లో పురోగతి లేనందుకు మెమోలు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.